క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి విరాళం



కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి గ్రామ శివారులో గల శ్రీదత్తకోటిలింగేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన ధ్యాన మందిరం ఉత్తరద్వారం ఏర్పాటు కోసం హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సిమెంట్ సంస్థల ఏజెన్సీ బీమా శ్రీనివాసులు తన భార్య బీమా అండాలమ్మ జ్ఞాపకార్థం రూ.80వేలు విరాళంగా ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

బీసీలను చైతన్యం చేసేందుకు కృషి



కొత్తకోట రూరల్: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మాలపల్లె రామన్‌గౌడ్ నియమితులయ్యారు. శుక్రవారం కొత్తకోట గౌడ సంఘం నాయకులు మాలపల్లె గ్రామానికి చేరుకుని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రామన్‌గౌడ్‌ను కలిసి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రామన్‌గౌడ్ మాట్లాడుతూ బీసీ సంక్షేమం కోసం చేసే పోరాటంలో పార్టీలకు అతీతంగా కలిసి రావాలని కోరారు. బీసీలను చైతన్యం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కొత్తకోట పట్టణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం తిరుపతన్నగౌడ్, ఆనంద్‌గౌడ్, అజ్జకొల్లు నర్సింహ్మగౌడ్ తదితరులు ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ కాయిల్స్ చోరీ



ఆత్మకూర్: మండలంలోని గుంటిపల్లి గ్రామ శివారులోని ఎత్తిపోతల పథకం పంప్‌హౌజ్ వద్ద నిరుపయోగంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్‌ను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారని ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. గురువారం అర్ధరాత్రి ట్రాన్స్‌ఫార్మర్‌ను కొల్లగొట్టి అందులోని విలువైన కాపర్ కాయిల్స్‌ను ఎత్తుకెళ్లినట్లు గుర్తించిన రైతులు పోలీసులకు సమాచారం అందించారన్నారు. ఈ విషయమై ఇరిగేషన్ ఏఈ వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

బొలెరో వాహనానికి నిప్పు



ఆత్మకూర్: పట్టణంలోని మార్కెట్‌యార్డులో సివిల్‌సప్లయ్ గోదాం ఎదుట ఆపిన బొలెరో వాహనానికి గుర్తు తెలియని దుండగులు నిప్పుపెట్టడంతో వాహనం దగ్ధమైందని ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. గురువారం అర్ధరాత్రి గోదాం ఎదుట ఉంచిన వాహనానికి నిప్పు పెట్టడంతో క్యాబిన్ పూర్తిగా దగ్ధమైందని బాధితుడు చాకలిసుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

రైతు పరిశ్రమల బిల్లు ప్రవేశపెట్టాలి



ఆత్మకూర్: రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు రైతు పరిశ్రమ బిల్లును ప్రవేశపెట్టాలని ఉమ్మడి పాలమూరు రైతు ఐక్యమత్యం సంఘం అధ్యక్షుడు పాండురంగ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో రైతులతో సమావేశమయ్యారు. ఆ బిల్లు ద్వారా రైతులు పండించిన పంటలకు సొంతంగా ధర నిర్ణయించే హక్కు కలుగుతుందని, రైతులు ఆర్థికంగా బలపడుతారని, ఈ దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సముచిత నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు సత్యనారాయణ, బాలరాజు, నాగన్న, సుధాకర్, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

బాలల పరిరక్షణకు ముందడుగు



పెబ్బేరులో..



కొత్తకోటలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వివిధ శాఖల అధికారులు

కొత్తకోట రూరల్: సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం బాల బాలికలను రక్షించుకునేందుకు బాలల పరిరక్షణ కమిటీలు ఎంతో ఉపయోగపడుతాయని కొత్తకోట మండల ప్రత్యేక అధికారి రాంమహేశ్వర్ రెడ్డి అన్నారు. కలెక్టర్ ఆదర్శ్‌సురభి ఆదేశానుసారం శుక్రవారం కొత్తకోట మండల పరిషత్ కార్యాలయంలోని ప్రొఫెసర్ జయశంకర్ సమావేశ మందిరంలో రూరల్ డెవలప్‌మెంట్ వారి ఆధ్వర్యంలో మండల 'బాలల పరిరక్షణ కమిటీ'ని ఏర్పాటు చేశారు. కమిటీ చైర్మన్‌గా రాంమహేశ్వర్‌రెడ్డి, కన్వీనర్‌గా ఎంపీడీఓ చెన్నమ్మ, సభ్యులుగా ఏపీఓ బాలరాజు, ఎంఈఓ కృష్ణయ్య, డాక్టర్ ఆసియానా బేగం, మండల మహిళా సమాఖ్య సభ్యురాలు ప్రసన్న, పంచాయతీ కార్యదర్శులు నియమితులయ్యారు. కార్యక్రమానికి డీడబ్ల్యూఓ లక్ష్మమ్మ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ మంజునాథ్‌రెడ్డి, లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆసియానాబేగం, ఎంపీఓ సుదర్శన్, ఎంఈఓ కృష్ణయ్య, ఏపీఓ బాలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ఎక్కడైనా అనాథ బాలబాలికలు ఉన్నట్లు గుర్తించిన, బాల్య వివాహాలు చేస్తున్నట్లు తెలిసినా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. తమకు సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098, పోలీస్ 100, లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ మొబిలైజర్ హరికృష్ణ అన్నారు. అనంతరం బాలల పరిరక్షణ కమిటీలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

వీపనగండ్ల: బాలికలకు రక్షణగా ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేసినప్పుడే బాల్యవివాహాలను అరికట్టవచ్చని జిల్లా శిశు సంక్షేమ అధికారిని లక్ష్మమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ చేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ చంద్రశేకర్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఇన్‌చార్జ్ తహసీల్దార్ కృష్ణమూర్తి, జిల్లా బాలల పరిరక్షణ కమిటీ కన్వీనర్ రాంబాబు, ఎస్‌ఐ రాణి, వైద్యాధికారి రాజశేఖర్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట: బాలల సంరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ గోవింద్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్ సమక్షంలో బాలల సంరక్షణ, బాల్యవివాహాల నిర్మూలన కోసం 14 మందితో కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

రేవల్లి మండలంలో..

రేవల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ యాదయ్య ఆధ్వర్యంలో బాలల సంరక్షణ, బాల్యవివాహాలు నిర్మూలనకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. బాలల సంరక్షణ అధికారి యాదమ్మ పలు విషయాలు గురించి వివరించారు.

వనపర్తి రూరల్: పెబ్బేరు మండల ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక అధికారి అడిషనల్ డీఆర్‌డీఓ నాగేంద్రం అధ్యక్షతన బాల్య వివాహాలపై నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్ర, ఎస్‌ఐ హరిప్రసాద్‌రెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బాలీశ్వరి, ఎంపీఓ రోజా, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత్, ఏపీఎం, ఫీల్డ్‌అసిస్టెంట్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కలిసి కట్టుగా నిర్మూలిద్దాం

అమరచింత: బాల్యవివాహాలను కలిసికట్టుగా నిర్మూలించి బాలికలు చదువులో రాణించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మండల ప్రత్యేక అధికారి డీపీఓ సురేష్‌కుమార్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆయా శాఖల అధికారులతో బాల్యవివాహాల నిర్మూలన కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్‌సింగ్, ఎంపీడీఓ శ్రీనివాసులు, సీడీపీఓ రాజ్యలక్ష్మి, ఏఎస్‌ఐ జమీరుద్దిన్, ఎంపీఓ నరసింహులు, ఏపీఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.



అమరచింతలో..



గోపాల్‌పేటలో..



వీపనగండ్లలో..

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



అమరచింతలో మున్సిపల్ ప్రత్యేక అధికారి లక్ష్మప్ప, చైర్‌పర్సన్ మంగమ్మ, కమిషనర్ నురుల్‌నదీం



పాన్‌గల్ మండలం కేతేపల్లిలో..

ఆత్మకూర్: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి బీరం సుబ్బారెడ్డి, తహసీల్దార్ చాంద్‌పాషా, ఎంపీడీఓ సుజాత, ఎంపీఓ శ్రీరాంరెడ్డి అన్నారు. కలెక్టరు ఆదర్శ్‌సురభి ఆదేశాల మేరకు శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

పట్టణంలోని 4వ వార్డులో కౌన్సిలర్ మహేశ్వరి ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ శశిధర్, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు.

నిల్వ నీటితోనే రోగాలు

పాన్‌గల్: కాలనీల్లో నిల్వ నీటితో దోమలు వృద్ధి చెంది రోగాలు సంభవిస్తాయని, కాలనీల్లో నీరు నిల్వ లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పీహెచ్‌సీ కమ్యూనిటీ ఆఫీసర్ రామయ్య అన్నారు. పాన్‌గల్, శాగాపూర్, కేతేపల్లి, తెల్లరాళ్లపల్లి, మాధరావుపల్లి గ్రామాల్లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారానికి ఒక్కసారి ఇంటిలోని తాగునీటి ట్యాంకులు, నీటి తొట్లను శుభ్రం చేసి నూతన నీటిని పట్టుకోవడంతో దోమల వృద్ధిని అరికట్టవచ్చన్నారు.

అమరచింత: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటామని మున్సిపల్ ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మప్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ అన్నారు. పట్టణంలోని పదో వార్డులో వారు పర్యటించి ఏపుగా పెరుగుతున్న గడ్డి పొదలను తొలగించి, తాగునీటి కుళాయిల వద్ద పరిసరాలను శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లారు. రహదారిపై నిలిచిన వర్షపు నీటిని మళ్లించడం వంటి పనులను మున్సిపల్ కార్మికులతో చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్ గోపి, కమిషనర్ నురుల్‌నదీం తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఆర్డీఓ ఉమాదేవి

డీఆర్డీఓ ఉమాదేవి

పాన్‌గల్: బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని డీఆర్డీఓ ఉమాదేవి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బాలల పరిరక్షణ కమిటీ, బాల్య వివాహాల నిర్మూలనపై మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లోని బాలల పరిరక్షణ కమిటీలను సమన్వయం చేసుకుంటూ పని చేయాలని సూచించారు. బాల్య వివాహాలు చట్టారీత్యా నేరమని.. అమ్మాయి 18, అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలన్నారు. బడిఈడు పిల్లలను పాఠశాల మాన్పించి పనులు చేయించడం నేరమని.. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని కోరారు. బాల్యలతో పనులు చేయిస్తే టోల్‌ఫ్రీ నంబర్ 1098 సమాచారం ఇవ్వాలన్నారు. బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. అంతకుముందు అనీమియాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. సమావేశంలో ఎంపీడీఓ గోవిందరావు, తహసీల్దార్ సుభాష్‌నాయుడు, ఎంపీఓ రఘురాములు, ఏపీఎం సక్రూనాయక్, ఎంఈఓ శ్రీనివాసులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షాహీన్‌బేగం, హెచ్‌సీ చంద్రశేఖర్, ఆర్డీఎస్ సొసైటీ రాజశేఖర్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి..

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని డీఆర్డీఓ ఉమాదేవి అధికారులకు సూచించారు. ఫ్రైడే డ్రైడేలో భాగంగా మండలంలోని దావాత్‌ఖాన్‌పల్లిలో ఆమె పర్యటించారు. నిల్వ నీటితో దోమలు వృద్ధిచెంది రోగాలు వస్తాయని.. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారుల ప్రగతి, అందుతున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. ఆమె వెంట మండలస్థాయి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ఉన్నారు.

ప్రత్యేక అధికారుల నియామకం



నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన వసురాంతండా

ఖిల్లాఘనపురం: మండలంలో నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ కలెక్టర్ నుంచి ఆదేశాలు అందాయని ఎంపీడీఓ వెంకటాచారి శుక్రవారం తెలిపారు. మల్కిమియాన్‌పల్లి పంచాయతీలో ఉన్న వసురాంతండా, సూర్యతండా, దేవబండతండాలను కలిపి వసురాంతండాను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా వెనికితండా గ్రామ పంచాయతీలోని ముందలితండాను ప్రభుత్వం ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసిందన్నారు. ఈ రెండు గ్రామ పంచాయతీలకు గాను వసురాంతండా గ్రామ పంచాయతీకి ఎంఈఓ జయశంకర్, ముందలితండా గ్రామ పంచాయతీకి తనను ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ కలెక్టర్ నుంచి గురువారం తమకు ఆదేశాలు అందాయన్నారు.

రెండు మట్టి ట్రాక్టర్లు పట్టివేత

పాన్‌గల్: అక్రమంగా మొర్రం మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్న ఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కిష్టాపూర్‌తండా సమీపంలో గుట్టపై జేసీబీ సాయంతో కిష్టాపూర్ తండాకు చెందిన ముడావత్ మణి, జక్కుల నాగరాజు, ముడావత్ దాసు ట్రాక్టర్లలో మొర్రం నింపి తరలిస్తున్న క్రమంలో స్పెషల్ టీం పోలీసులు పట్టుకొని వాటిని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఆయా ట్రాక్టర్లు, జేసీబీలపై జరిమానా నిమిత్తం మైనింగ్ శాఖకు సిఫార్స్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

2 ఇసుక టాక్టర్లు

వీపనగండ్ల: మండలంలోని తూంకుంట వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు టాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రాణి తెలిపారు. తూంకుంట గ్రామానికి చెందిన టాక్టర్ యజమానులు కోటేశ్వర్, పరశురాముడుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మండలంలో అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.

గోపాల్‌పేట: మండలంలోని ఏదుల గ్రామ శివారులో శుక్రవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేశామని గోపాల్‌పేట ఎస్‌ఐ నరేష్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. కోడేరు మండలం నాగులపల్లికి చెందిన మాందాపురం మనోజ్ ఏదుల సమీపంలోని వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండడంతో శుక్రవారం పోలీసులు పట్టుకొని ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి, డ్రైవర్‌పై కేసు నమోదు చేశామన్నారు.

'ఉపాధి' పనులు కల్పించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ సుజాత

ఆత్మకూర్: మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులను వేగవంతంగా చేపట్టాలని ఎంపీడీఓ సుజాత, ఎంపీఓ శ్రీరాంరెడ్డి, ఏపీఓ విజయభాస్కర్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. మండలంలోని గ్రామాల్లో నిర్దేశించిన పనులను పూర్తిచేయడంతో పాటు వచ్చే ఏడాదిలో చేపట్టబోయే పనుల నిమిత్తం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి జాబితాను సిద్ధం చేయాలన్నారు. నర్సరీల ఏర్పాటులో నిర్లక్ష్యం వహించరాదని, కూలీలకు పని కల్పించడంతో పాటు వారికి ఇవ్వాల్సిన బిల్లులను ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా ముందుకెళ్లాలని సూచించారు.

పాఠశాలను శుభ్రంగా ఉంచాలి



పాఠశాలను సందర్శించిన ఎంపీడీఓ శ్రీనివాసరావు

వీపనగండ్ల: ప్రభుత్వ పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడే విద్యార్థులు అంటువ్యాధుల బారిన పడకుండా ఉండగలుగుతారని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాల ఆవరణలో అపరిశుభ్రంగా ఉన్న మురుగు గుంట పరిశీలించి, తక్షణమే సంపూర్ణంగా నిర్మించాలని పంచాయతీ కార్యదర్శిని ఆయన ఆదేశించారు. అధికారులతో పాటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, వర్కర్లు, విద్యార్థులు కూడా పారిశుద్ధ్య పనుల్లో భాగస్వాములవ్వాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఓ అరుణ, పంచాయతీ కార్యదర్శి దర్గయ్య, అంగన్‌వాడీ టీచర్లు సుగుణాబాయి, సువర్ణ, కమల, మహేశ్వరి, ఏఎన్‌ఎం రామచంద్రమ్మ, ఆశావర్కర్లు రాణి, రాధ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రైతు సదస్సుకు భారీగా తరలిరండి



కంభాళాపురంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

వనపర్తి రూరల్: వనపర్తిలోని పాల కేంద్రం వద్ద ఈ నెల 29న జరిగే ప్రజా రైతు సదస్సుకు శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాల నుంచి భారీగా రైతులు తరలి రావాలని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వనం రాములు, వెంకటస్వామి కోరారు. వారు బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులతో కలిసి కంచిరావుపల్లి, సూగూరు, కొత్తసూగూరు, ఈర్లదిన్నె, బుడ్డిపాడు, బునాదిపురం, పెంచికలపాడు, కంభాళాపురం గ్రామాల్లో తిరుగుతూ రైతులకు అవగాహన కల్పించి భారీగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

హామీల అమలులో విఫలం

కొత్తకోట రూరల్: రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎంపీటీసీ నాగేందర్‌రావు, సీనియర్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు. పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లిలో వారు మాట్లాడుతూ రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయకుండా అన్నదాతలను మోసం చేశారని ధ్వజమెత్తారు. వరి ధ్యాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని అధికారంలో వచ్చిన వారు ఇప్పుడు యూటర్న్ తీసుకున్నారన్నారు. ఈ నెల 29న జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా రైతు సదస్సుకు కార్యకర్తలు తరలిరావాలని భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌గౌడ్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు విడుదల చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ఆత్మకూర్: పెండింగ్‌లో ఉన్న బోధన ఫీజులు, ఉపకార వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవ, ఉపాధ్యక్షుడు మహేందర్, కార్యదర్శులు వినయ్, రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యార్థులతో కలిసి ఆత్మకూర్ పురవీధుల గుండా భారీ ర్యాలీ చేపట్టి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 2021 నుంచి 2024 వరకు మూడేళ్ల బకాయిలు రూ.8,300 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో అమల్లోకి వచ్చిన ఈ పథకానికి గత పాలకులు తూట్లు పొడిచారని, ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. బోధన ఫీజులు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ చాంద్‌పాషాకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రాఘవేంద్ర, అశోక్, జ్యోతి, నందిని, వెంకటేష్, శ్రీనాథ్, విద్యార్థులు ఉన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



పశువులకు టీకాలు వేస్తున్న మండల పశువైద్యాధికారి

పాన్‌గల్: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డా.సురేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు తెల్లరాళ్లపల్లి గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు ఆయన పేర్కొన్నారు. పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో రైతులు అందుబాటులో ఉంటూ తమ పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్‌ఎస్‌ఏ సత్యనారాయణ, వీఏ బాలీశ్వర, పశువైద్య సిబ్బంది బుచ్చన్న, చంద్రయ్య, శివ, కార్తీక్, వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



తోమాలపల్లిలో బాధితుడికి ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పాన్‌గల్: మండలంలోని బహదూర్‌గూడెంలో నర్సింహ, తెల్లరాళ్లపల్లి గ్రామంలో శ్యామలమ్మ మృతి చెందారు. శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాలకు చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బహదూర్‌గూడెంలో నర్సింహ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, నరేందర్‌గౌడ్, తిరుపతయ్యనాయుడు, విష్ణు, దర్గయ్యనాయుడు, జూపల్లి యువసేన నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో..

వనపర్తి రూరల్: పెబ్బేరు మండలంలోని తోమాలపల్లికి చెందిన మాజీ వార్డు సభ్యుడు విష్ణుయాదవ్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని గ్రామానికి వచ్చాడు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అతడి ఆర్థిక పరిస్థితి గుర్తించి అందరితో పోగు చేసిన రూ.25 వేల నగదును శుక్రవారం విష్ణుయాదవ్‌కు అందజేశారు. వారికి బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్, రామన్‌గౌడ్, రాముడునాయుడు, చంటి, అశోక్, ఉమేష్‌గౌడ్, ఎల్లస్వామి, మహదేవయ్య, శ్రీనుయాదవ్, శ్రీనివాసులు, శివకుమార్, బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం



హైదరాబాద్ వెళ్తున్న మున్సిపల్ కార్మికులు

అమరచింత: మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో రాజీలేని పోరాటాలు చేస్తున్నామని మున్సిపల్ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్ అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సీడీఎంఏ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం పట్టణం నుంచి ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలని కోరారు. ప్రభుత్వాలు మారినా మున్సిపల్ కార్మికుల తలరాతలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులంతా సంఘటితంగా పోరాడినప్పుడే హక్కులను సాధించుకుంటామన్నారు. ప్రేమ్‌కుమార్, చిన్న, హరికృష్ణ, అలీపాషా, తిప్పన్న పాల్గొన్నారు.